నమస్తే తెలంగాణ
Telangana Today

నిపుణ

నమస్తే తెలంగాణ
కరీంనగర్, శుక్రవారం 8 మార్చి 2024
www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna



# విశాల సామ్రాజ్య శాసనాధిపతులు

**మౌర్యసామ్రాజ్య పతనానంతరం దక్షిణాన శాతవాహనులు రాజ్యస్థాపన చేశారు. దక్షిణ భారతదేశాన్ని పాలించిన తొలి చారిత్రక రాజ వంశంగా శాతవాహనులు ఖ్యాతి గడించారు. సుమారు 450 సంవత్సరాల పాటు పాలించి అనేక దండయాత్రల నుంచి దక్షిణాపథాన్ని రక్షించి సువిశాల సామ్రాజ్యాన్ని స్థాపించారు. రాజకీయ సమైక్యతను సాధించి, సాంస్కృతిక సేవలను అందించారు. ఉత్తర భారతదేశంలో మగధ వరకు తమ దిగ్విజయ యాత్రలను నిర్వహించారు.**

గ్రూప్స్ ప్రత్యేకం
తెలంగాణ చరిత్ర

- ఆంధ్రుల ప్రస్తావన మొదటిసారి రుగ్వేదంలో భాగమైన ఐతరేయ బ్రాహ్మణంలో (క్రీ.పూ.1000) ఉంది. తెలంగాణ అంటే ఆంధ్ర ప్రాంతమే కాకుండా తమిళనాడు కూడా కలిసి ఉండేది. గోల్కొండ కుతుబ్ షాహీల కాలంలో తెలంగాణ అంటే కోస్తాంధ్ర కూడా అని అర్థం. నిజాంల పాలనలోని ఉత్తర సర్కారులు (కోస్తా), సీడెడ్ జిల్లాల (రాయలసీమ)ను ఈస్ట్ ఇండియా కంపెనీకి ఇచ్చిన తర్వాత హైదరాబాద్ రాష్ట్రం లోని తెలుగు భాషా ప్రాంతాన్ని తెలంగాణగా వ్యవహరించారు. బౌద్ధ జాతక కథలు (క్రీ.పూ. 600–400) గోదావరి–కృష్ణా నదుల మధ్య ప్రాంతాన్ని అంధపథం, అంధకరర్థం అని పేర్కొన్నాయి. అంగుత్తర నికాయ అనే బౌద్ధ గ్రంథం క్రీ.పూ. 6వ శతాబ్దంలో వెలసిన షోడశ మహాజన పదాల్లో దక్షిణ భారత దేశంలో వెలసిన ఏకైక జన పదం అస్మక (ఉమ్మడి నిజామాబాద్, కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాలు) గురించి పేర్కొంది.
- తెలంగాణలోని కోటి లింగాల్లో శాతవాహనుల పాలన ప్రారంభమైన తర్వాత ప్రతిష్ఠానపురం (పైఠాన్) రాజధాని అయింది. క్రీ.పూ.ఒకటో శతాబ్దం నుంచి క్రీ.శ. మూడో శతాబ్దం మధ్య భాగం వరకు వీరి పాలన కొనసాగింది. శాతవాహనుల పాలనలో సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక రంగాల్లో ప్రగతిశీల మార్పులు చోటుచేసుకున్నాయి.
- శాతవాహనుల గురించి తెలియజేసే ఆధారాలు రెండు రకాలు
  1) సాహిత్య ఆధారాలు
  1) పురావస్తు ఆధారాలు

## సాహిత్య ఆధారాలు

సాహిత్య ఆధారాలు రెండు రకాలు

**స్వదేశీ రచనలు**

ఐతరేయ బ్రాహ్మణం
మహాభారతం
హర్షచరిత్ర
లీలావతి పరిణయం
కథాసరిత్సాగరం
గాథాసప్తశతి
బృహత్కథ
కామసూత్రాలు
కాతంత్రవ్యాకరణం
సుహృల్లేఖ

**విదేశీ రచనలు**

పెరిప్లస్ ఆఫ్ ది ఎరిత్రియన్ సీ
ప్లీనీ రచనలు
టాలమీ రచనలు
మెగస్తనీస్ ఇండికా
హుయాన్‌త్సాంగ్ రచనలు


**పురావస్తు ఆధారాలు**

1) శాసనాలు 2) నాణేలు
3) గుహలు 4) శిల్పాలు
5) స్థూపాలు 6) ప్రదేశాలు

- శాతవాహనుల శాసనాలు బ్రాహ్మీలిపిలో, ప్రాకృత భాషలో ఉన్నాయి. శాతవాహన రాజులు, వారి బంధువులు వేయించిన 24 శాసనాలు మాత్రమే లభించాయి. శాసనాలపై బాగా అధ్యయనం చేసింది బుహ్లర్.

**ముఖ్యమైన శాసనాలు**

1. నానాఘాట్ శాసనం 2. నాసిక్ శాసనం
3. భట్టిప్రోలు నిగమసభ శాసనం
4. ఉన్నాఘర్ శాసనం 5. మ్యాకధోని శాసనం
6. హాతిగుంఫా శాసనం 7. జునాగఢ్ శాసనం
8. ఎర్రగుడి రాజుల మందగిరి శాసనం
9. మస్కీ శాసనం 10. కన్హేరీ శాసనం



## నానాఘాట్ శాసనం

**వేయించినవారు :** దేవీ నాగానిక
**భాష :** ప్రాకృతం

- దేవీ నాగానిక మొదటి శాతకర్ణి భార్య
- ఇది అలంకార శాసనం. దీనిపై తొలి శాతవాహన రాజుల ప్రతిమలు చెక్కారు.
- ఇది వైదిక క్రతువులు నిర్వహిస్తున్న రాజును ప్రశంసిస్తున్న శాసనం.
- ఈ శాసనం శాతవాహనులు, మరాఠాల మధ్య గల వైవాహిక సంబంధాల గురించి తెలియజేస్తుంది.
- ఈ శాసనం వల్ల మొదటి శాతకర్ణి విజయాలు, అప్రతిహత చక్ర, దక్షిణాపథపతి అనే బిరుదులు ఉండేవని తెలుస్తున్నది.
- మొదటి శాతకర్ణి రెండుసార్లు అశ్వమేధయాగం చేసినట్లు, అనేక గ్రామాలను దానం చేసినట్లు ఈ శాసనం తెలియజేస్తుంది.
- నానాఘాట్ శాసనం పౌరాణిక హిందూమతం గురించి ప్రస్తావించింది.

## నాసిక్ శాసనం

**వేయించినది:** గౌతమీ బాలశ్రీ
**భాష:** ప్రాకృతం

- గౌతమీ బాలశ్రీ, గౌతమీపుత్ర శాతకర్ణి తల్లి. బాలశ్రీ రాజర్షి వధువుగా వర్ణించబడింది.
- ఈ శాసనం వాసిష్ఠీపుత్ర పులోమావి కాలంలో జారీ చేసినది.
- ఇది గద్యరూపంలో ఉన్నది. గౌతమీపుత్ర శాతకర్ణి చేసిన దండయాత్రలు, సాధించిన విజయాలు, ఘనతను, సామ్రాజ్య విస్తీర్ణం ఈ శాసనం తెలియజేస్తుంది.
- గౌతమీ పుత్ర శాతకర్ణి తన తల్లి బాలాశ్రీతో కలిసి లునర్థకొండపై నివసించే భిక్షులకు దాన ధర్మాలు చేశారని ఈ శాసనం ద్వారా తెలుస్తుంది.
- ఈ శాసనం ద్వారా క్షహరాట, క్షాత్రప, శాతవాహనుల రాజకీయ చరిత్రకు సంబంధించిన వివరాలున్నాయి.
- నాసిక్ శాసనం ద్వారా గౌతమీ పుత్ర శాతకర్ణికి క్షహరాట వంశ నిరవశేషకర, త్రిసముద్ర తోయ పీతవాహన, ఏక బ్రాహ్మణ, ఆగమనిలయ వంటి బిరుదులున్నట్లు తెలుస్తుంది.
- శాతవాహనుల కాలంలో పౌరాణిక వాఙ్మయం ప్రచారంలో ఉన్నట్లు పేర్కొంది.

## భట్టిప్రోలు నిగమసభ శాసనం

**జారీ చేసింది:** కుబేరుడు

- నగరపాలిక సభలైన నిగమసభల గురించి ఈ శాసనం తెలియజేస్తుంది.
- శాతవాహనుల కాలంలో ఉన్న పట్టణ ప్రాంతాలను గురించి తెలుపుతుంది.

**ఉన్నాఘర్ శాసనం:** ఈ శాసనం శాతవాహనుల కాలం నాటి పరిపాలనా వ్యవస్థ, మంత్రిమండలి గురించి వివరాలను తెలియజేస్తుంది.

**కన్హేరీశాసనం:** దీన్ని తొలి తరం శాతవాహన రాజు కృష్ణుడు (కన్హా) వేయించాడు.

## మ్యాకధోని శాసనం

**వేయించినది:** మూడో పులోమావి
**లభించిన ప్రాంతం:** బళ్లారి

- మూడో పులోమావి చివరి శాతవాహన చక్రవర్తి.
- శాతవాహనుల పతనం గురించి తెలియజేశాడు.
- ఈ శాసనం శాతవాహనుల గ్రామ పాలన గురించి, గ్రామంలో ముఖ్యమైన శాంతిభద్రతల అధికారి గుల్మిక వివరాలను తెలియజేస్తుంది.

## హాతిగుంఫా శాసనం

**వేయించినది:** ఖారవేలుడు

- ఖారవేలుడు కళింగ పాలకుడు
- ఖారవేలుడు మొదటి శాతకర్ణి చక్రవర్తికి సమకాలీనుడు
- ఈ శాసనం ద్వారా మొదటి శాతకర్ణి రాజ్యంపై ఖారవేలుడు ముషిక నగరంపై చేసిన దాడి గురించి, ఆ నగరానికి పితుండ అని పేరు పెట్టినట్లు తెలుస్తుంది.
- ఈ శాసనం చతురంగ బలాలను గురించి ప్రస్తావించింది.

## జునాగఢ్ శాసనం

**జారీచేసినది:** రుద్రదాముడు

- సంస్కృత భాషలో జారీచేసిన మొదటి శాసనం.
- ఈ శాసనం గౌతమీపుత్ర శాతకర్ణి రుద్రదాముడిని ఓడించినట్లు పేర్కొంది.
- శాతవాహనులు, ఉజ్జయినీ క్షాత్రపుల వైవాహిక సంబంధాలను గురించి ఈ శాసనం తెలియజేస్తుంది.
- రుద్రదాముడు తన కుమార్తె రుద్రదమనికను శాతవాహన రాజైన వాసిష్ఠీపుత్ర శాతకర్ణికి ఇచ్చి వివాహం చేసినట్లు తెలుస్తుంది.

## ఎర్రగుడి, రాజులమందగిరి శాసనం

**జారీ చేసినది:** అశోకుడు
**భాష:** ప్రాకృతం

- శాతవాహనులు మౌర్యుల సామంతులని, ఆంధ్రభృత్యులని ఈ శాసనం తెలుపుతుంది.

## నాణేలు

- మౌర్యులు కాలంలో నాణేలను వర్తక సంఘాలు ముద్రించేవి. వాటిని పంచ్‌మార్క్‌డ్ నాణేలనేవారు.
- పంచ్‌మార్క్‌డ్ నాణేల్లో అధికంగా వెండి నాణేలుండేవి.
- శాతవాహనులు సీసం, రాగి నాణేలను అధిక సంఖ్యలో ముద్రించారు. రాగి, తగరం, లోహాల మిశ్రమంతో ఫోటిన్ నాణేలను కూడా ముద్రించారు.
- గౌతమీపుత్ర శాతకర్ణి కాలం నుంచి వెండి నాణేలను కూడా ఉపయోగించారు. తక్కువగా రాగి నాణేలుండేవి.
- మౌర్యుల తర్వాత నాణేల ముద్రణ వర్తక సంఘాల నుంచి రాజుల వశం అయింది.
- కరీంనగర్ జిల్లా కోటిలింగాలలో రణోగోభద్ర, రణోసమాగో అనే రాజుల పేర్లు గల నాణేలు లభించాయి. ఇవే తెలంగాణలో లభించిన రాజుల పేర్లు గల తొలి నాణేలు.
- శాతవాహనుల కాలంలో ముద్రణకు ఉపయోగించిన దిమ్మెలు, నాగార్జున కొండలో లభించాయి.
- శాతవాహనులు తమ నాణేలను వివిధ రకాల లోహాలను ఉపయోగించి ముద్రించారు. అవి

| | |
|---|---|
| సీసం | రాగి |
| తగరం | ఫోటిన్ (రాగి+తగరం) |
| వెండి | బంగారం |

- శాతవాహనులు కాలంలో నాణేలను – ఫోటిన్ నాణేలని, వెండి నాణేలు – కర్షపణాలు అని, బంగారు నాణేలను సువర్ణాలని పిలిచేవారు.
- ఒక సువర్ణం 35 కర్షాపణాలకు సమానమని రుషభదత్తుడి శాసన వల్ల తెలుస్తుంది.
- శాతవాహనులు తమ నాణేలపై బ్రాహ్మీలిపి, ప్రాకృత భాషను ఉపయోగించారు.
- శాతవాహనులు తమ నాణేలపై వివిధ రకాల బొమ్మలను ముద్రించారు.
- శాతవాహనుల నాణేలు తొలిసారిగా కోటిలింగాల ప్రాంతంలో బయటపడ్డాయి.
- ఆ నాణేలపై చిముఖ అనే పేరు ఉండటంతో అవి శ్రీముఖుడికి సంబంధించినవిగా గుర్తించారు. అంతే కాకుండా దీన్ని బట్టి శాతవాహనుల తొలి రాజధాని కోటిలింగాల అని తెలుస్తుంది.

**నాణేలపై ముద్రించిన గుర్తులు**

1) చైత్యం 9) అశ్వం
2) ఉజ్జయిని చిహ్నం 10) ఓడ
3) విల్లు 11) త్రిరత్న
4) ఏనుగు 12) స్వస్తిక్
5) సింహం 13) వృషభం
6) నందిపాద 14) సూర్యుడు
7) చంద్రుడు 15) కమలం
8) శంఖం

- అంతేకాకుండా శ్రీముఖ శాతవాహన, శాతకర్ణి రాజుల నాణేలతోపాటు శాతవాహనులకు పూర్వం పాలించిన స్థానిక రాజులైన గొబద, నారన, కంవాయసిరి, సమగోప మొదలైన రాజుల నాణేలు కూడా లభ్యమయ్యాయి. మహాసేనాపతి మహా తలవర వంటి సామంత రాజుల నాణేలు కూడా లభ్యమయ్యాయి.
- మొదటి శాతకర్ణి తన నాణేలపై అశ్వమేధ యాగం గురించి ముద్రించడం వల్ల వారి మత విధానం తెలుస్తుంది.
- గౌతమీపుత్ర శాతకర్ణి నహపాణుడిని ఓడించి



అతని నాణేలను తిరిగి తన పేరు మీద పునరుద్ధరించాడు. నాణేలు సుమారు 3200 జోగల్ తంబి వద్ద లభించాయి. వీటిని జోగల్‌తంబి నాణేలు లేదా పునర్‌ముద్రిత నాణేలు అంటారు.

- శాతవాహన రాజుల్లో వాసిష్ఠీపుత్ర శివ శాతకర్ణి ద్విభాషా నాణేలను ముద్రించాడు.
- శాతవాహన రాజుల్లో ఎక్కువ సంఖ్యలో నాణేలను ముద్రించింది. యజ్ఞశ్రీ శాతకర్ణి
- యజ్ఞశ్రీ శాతకర్ణి ఓడముద్ర గల నాణేలు ఎక్కువ సంఖ్యలో ముద్రించాడు.
- శాతవాహనులు సీసపు నాణేలను ఎక్కువ సంఖ్యలో ముద్రించాడు.
- యజ్ఞశ్రీ ముద్రించిన వెండినాణేలు సోపార రేవు పట్టణం వద్ద లభించాయి.
- శాతవాహన రాజుల్లో గౌతమీపుత్ర శాతకర్ణి, యజ్ఞశ్రీ శాతకర్ణి మాత్రమే వెండి నాణేలను ముద్రించారు.

**నిపుణ** విద్య, ఉద్యోగ సమాచారం

### సీబీఎస్ఈలో...

**న్యూఢిల్లీలోని సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ (సీబీఎస్ఈ)లో కింది ఖాళీల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- **మొత్తం ఖాళీలు:** 118
- **పోస్టులు:** అసిస్టెంట్ సెక్రటరీ, అకౌంట్స్ ఆఫీసర్, జూనియర్ ఇంజినీర్
- **విభాగాలు:** అడ్మినిస్ట్రేషన్, అకడమిక్స్, స్కిల్ ఎడ్యుకేషన్, ట్రెయినింగ్
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** ఏప్రిల్ 11
- **వెబ్‌సైట్:** https://www.cbse.gov.in

### సీడాట్‌లో...

**సెంటర్ ఫర్ డెవలప్‌మెంట్ ఆఫ్ టెలిమ్యాటిక్స్ (సీడాట్)లో రెగ్యులర్/కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది ఖాళీల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- **మొత్తం ఖాళీలు:** 8
- **పోస్టులు:** డిప్యూటీ రిజిస్ట్రార్, హిందీ ఆఫీసర్, అడ్వైజర్ 5జీ, అడ్వైజర్ రైల్వేస్, సీనియర్ మేనేజర్
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** ఏప్రిల్ 15
- **వెబ్‌సైట్:** www.cdot.in

### బామర్ లారీలో...

**ప్రభుత్వ సంస్థ బామర్ లారీస్ అండ్ కంపెనీ లిమిటెడ్‌లో కింది ఖాళీల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- **మొత్తం ఖాళీలు:** 18
- **పోస్టులు:** సీనియర్ మేనేజర్, మేనేజర్, డిప్యూటీ మేనేజర్, అసిస్టెంట్ మేనేజర్
- **విభాగాలు:** ప్రొడక్ట్ డెవలప్‌మెంట్, ఇండస్ట్రియల్ సేల్స్, సేల్స్ అండ్ మార్కెటింగ్ తదితరాలు
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** మార్చి 29
- **వెబ్‌సైట్:**https://www.balmerlawrie.com

### ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్

పోటీ పరీక్షల ప్రత్యేకం

- గ్రూప్స్.. హిస్టరీ, ఇంటర్ సెకండ్ ఇయర్ కామర్స్ మోడల్ పేపర్ కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

# ప్రపంచ నీటి ఏనుగుల దినోత్సవం ఎప్పుడు నిర్వహిస్తారు?

## డైలీ కరెంట్ అఫైర్స్ ప్రశ్నలు

1. దేశంలో మొట్టమొదటిసారిగా నీటి అడుగులో మెట్రో రైల్ సర్వీసులను కోల్‌కతాలో ప్రారంభించారు. దీనికి సంబంధించి సరైన అంశాలు ?
   1) హుగ్లీ నదీ కింద దీన్ని మార్చి 6న ప్రారంభించారు
   2) గ్రీన్ చానెల్
   3) కోల్‌కతా మెట్రో ఈస్ట్–వెస్ట్ కారిడార్‌లో హౌరా, సాల్ట్ లేక్ మధ్యలో దీన్ని నిర్మించారు
   4) దేశంలో తొలిసారిగా మెట్రో రైల్ కోల్‌కతాలో ప్రారంభమైనది
   **జవాబు : 1,2,3,4**
2. లక్షదీవుల్లో మార్చి 6న ప్రారంభమైన ఐఎన్ఎస్ జటాయువు నౌకా స్థావరానికి సంబంధించి సరైన అంశాలు ?
   1) మినికాయ్ దీవుల్లో ప్రారంభించారు
   2) దీన్ని నేవీ చీఫ్ అడ్మిరల్ ఆర్ హరి కుమార్ ప్రారంభించారు
   3) పశ్చిమ అరేబియా సముద్రంలో యాంటి పైరసీ, యాంటీ నార్కోటిక్స్ కార్యకలాపాల నియంత్రణ కోసం
   4) పైవన్నీ సరైనవే **జవాబు : 4**
3. ప్రపంచ మహిళా దినోత్సవాన్ని ఏటా మార్చి 8న నిర్వహిస్తారు. దీనికి సంబంధించి సరైన అంశాలు ఏవి?
   1) మొట్టమొదటి ప్రపంచ మహిళా దినోత్సవాన్ని 1911లో నిర్వహించారు
   2) 2024 మహిళా దినోత్సవ థీమ్: ‘Invest in Women: Accelerate Progress’
   3) పైవన్నీ సరైనవే **జవాబు : 3**
4. శ్వాసతో షుగర్ స్థాయిలను గుర్తించే పరికరానికి సంబంధించి సరైన అంశాలను గుర్తించండి?
   1) ఐఐటీ మండి శాస్త్రవేత్తలు దీన్ని రూపొందించారు
   2) ఈ పరికరం పేరు ‘నాన్ ఇనస్‌వాసివ్ గ్లూకోమీటర్’
   3) దీనిలో 8–10 మల్టీ సెన్సార్లను అమర్చారు
   4) ఎయిమ్స్ బిలాస్‌పూర్‌తో కలిసి ఈ పరికరాల్ని పరీక్షించారు
   5) పైవన్నీ **జవాబు : 5**

**సీఎస్‌బీ ఐఏఎస్ అకాడమీ, హైదరాబాద్ సౌజన్యంతో...**



కరెంట్ అఫైర్స్

1. ఎలక్టోరల్ బాండ్ల పథకం రాజ్యాంగ విరుద్ధమని సుప్రీంకోర్టు తీర్పు వెలువరించింది, ఈ పథకం ఏ సంవత్సరంలో ప్రారంభించారు?
   1) 2017 2) 2019
   3) 2020 4) 2018
2. బోయింగ్ ఇండియా డిఫెన్స్ నూతన ఎండీగా ఎవరు నియమితులయ్యారు?
   1) ఆనంద్ కుమార్
   2) నికిల్ జోషి
   3) కల్యాణ్ కుమార్
   4) వినయ్ కుమార్
3. భారత మార్ట్‌కు ప్రధాని మోదీ ఏ నగరంలో శంకుస్థాపన చేశారు?
   1) కొలంబో 2) బ్యాంకాక్
   3) దుబాయ్ 4) పారిస్
4. మొదటి డిజిటల్ ఇండియా ఫ్యూచర్ స్కిల్స్ సమ్మిట్ ఎక్కడ నిర్వహించారు?
   1) హైదరాబాద్ 2) న్యూఢిల్లీ
   3) గువాహటి 4) చెన్నై
5. ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ చార్టర్డ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా నూతన అధ్యక్షుడిగా ఎవరు ఎన్నికయ్యారు?
   1) వివేక్ చౌదరి
   2) రంజిత్ కుమార్ అగర్వాల్
   3) విజయ్ అనంత్
   4) సూర్య కుమార్
6. IRCTC నూతన సీఎండీ ఎవరు?
   1) ప్రతాప్ కుమార్
   2) సంజయ్ కుమార్ జైన్
   3) విజయ్ ఆనంద్
   4) మహేశ్ వర్మ
7. SBI క్యాపిటల్ మార్కెట్స్ నూతన ఎండీ అండ్ సీఈవో ఎవరు?
   1) వీరేంద్ర బన్సల్
   2) విజయ్ ఆనంద్ 3) కావేరి
   4) ఎస్.సోమనాథ్
8. సౌరాష్ట్ర క్రికెట్ అసోసియేషన్ స్టేడియానికి ఎవరి పేరు పెట్టారు?
   1) జై షా 2) కపిల్‌దేవ్
   3) సచిన్ 4) నిరంజన్ షా
9. భారత హ్యామర్ త్రోయర్ కుమారి డోపింగ్ కారణంగా ఎన్ని సంవత్సరాల పాటు నిషేధానికి గురైంది?
   1) 8 2) 11 3) 16 4) 12
10. ప్రపంచ నీటి ఏనుగుల దినోత్సవం ఎప్పుడు నిర్వహిస్తారు?
   1) ఫిబ్రవరి 17 2) ఫిబ్రవరి 16
   3) ఫిబ్రవరి 15 4) ఫిబ్రవరి 14

**సమాధానాలు**

| | | | |
|---|---|---|---|
| 1. 4 | 2. 2 | 3. 3 | 4. 3 |
| 5. 2 | 6. 2 | 7. 1 | 8. 4 |
| 9. 4 | 10. 3 | | |

1. స్వాతంత్ర్య సమరయోధుడు యుటిరోట్ సింగ్ విగ్రహాన్ని ఎక్కడ ఆవిష్కరించారు?
   1) ఉగాండా 2) ఢాకా
   3) కోల్‌కతా 4) మయన్మార్
2. ఇటీవల 840 మిలియన్ టన్నుల ఇనుప ఖనిజం నిక్షేపాలను ఏ రాష్ట్రంలో కనుగొన్నారు?
   1) ఒడిశా 2) తమిళనాడు
   3) పంజాబ్ 4) రాజస్థాన్
3. స్వలింగ వివాహాన్ని ఆమోదించిన మొదటి మెజారిటీ ఆర్థోడాక్స్ క్రైస్తవ దేశం ఏది?
   1) ఈజిప్ట్ 2) గ్రీస్
   3) ఫ్రాన్స్ 4) న్యూజిలాండ్
4. ఏ రాష్ట్రంలో ఎయిమ్స్ రెవారీకు ప్రధాని మోదీ శంకుస్థాపన చేశారు?
   1) మహారాష్ట్ర 2) తమిళనాడు
   3) కర్ణాటక 4) హర్యానా
5. ఇన్సాట్ 3డీఎస్ అనే ఉపగ్రహాన్ని ఏ వాహకనౌక ద్వారా ఇస్రో విజయవంతంగా ప్రయోగించింది?
   1) GSLV–F11 2) GSLV–F14
   3) GSLV–R14
   4) GSLV–R12
6. కాటన్ క్యాండీ (పీచు మిఠాయి)పై ఏ రాష్ట్రం నిషేధం విధించింది?
   1) ఉత్తరప్రదేశ్ 2) తెలంగాణ
   3) మహారాష్ట్ర 4) తమిళనాడు
7. ప్రపంచంలో డిజిటలైజ్ చేసిన మూడో అతి పెద్ద దేశంగా ఏది నిలిచింది?
   1) శ్రీలంక 2) ఇండియా
   3) ఫ్రాన్స్ 4) రష్యా
8. భారతీయ ఆటోమొబైల్ తయారీదారుల సంఘం 2023–24 ఆర్థిక సంవత్సరంలో మొత్తం వాహన విక్రయాల్లో ఏ రాష్ట్రం మొదటి స్థానంలో నిలిచింది?
   1) ఉత్తరప్రదేశ్ 2) తెలంగాణ
   3) మహారాష్ట్ర 4) తమిళనాడు
9. జల్ జీవన్ మిషన్ కింద ‘హర్ ఘర్ జల్’ పథకంలో 100 శాతానికి చేరుకున్న మొదటి ఈశాన్య రాష్ట్రం ఏది?
   1) సిక్కిం 2) అరుణాచల్ ప్రదేశ్
   3) మేఘాలయ 4) త్రిపుర
10. ఇటీవల ఏ బీమా సంస్థ అమృతబాల్ అనే పాలసీని కొత్తగా ప్రారంభించింది?
   1) బజాజ్ అలయన్స్ ఇన్సూరెన్స్
   2) భారతి ఆక్సా లైఫ్ ఇన్సూరెన్స్
   3) లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా 4) పైవన్నీ



11. భారత్ తరపున అత్యధిక వికెట్లు సాధించిన రెండో భారతీయుడు ఎవరు?
   1) విరాట్ కోహ్లి
   2) రవిచంద్రన్ అశ్విన్
   3) వినోద్ చంద్ర 4) రోహిత్ శర్మ
12. ప్రపంచ పర్యాటక స్థితిస్థాపకత దినోత్సవం ఎప్పుడు జరుపుకొంటారు?
   1) ఫిబ్రవరి 19 2) ఫిబ్రవరి 18
   3) ఫిబ్రవరి 17 4) ఫిబ్రవరి 20

**సమాధానాలు**

| | | | |
|---|---|---|---|
| 1. 2 | 2. 4 | 3. 2 | 4. 1 |
| 5. 2 | 6. 4 | 7. 2 | 8. 1 |
| 9. 2 | 10. 3 | 11. 2 | 12. 3 |



1. రాజస్థాన్‌లోని బార్సింగ్‌సర్‌లో ఎన్ఎల్‌సీ ఇండియా లిమిటెడ్‌కు చెందిన 300 మెగావాట్ల సోలార్ పవర్ ప్రాజెక్ట్‌కు ఎవరు శంకుస్థాపన చేశారు?
   1) అమిత్ షా 2) నరేంద్ర తోమర్
   3) నరేంద్ర మోదీ 4) అజిత్ పటేల్
2. ఇటీవల ఏ దేశ పార్లమెంటు రద్దయ్యింది?
   1) అమెరికా 2) రష్యా
   3) యూఏఈ 4) కువైట్
3. పార్లమెంటు ఉభయ సభలను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రోరోగ్ చేశారు, ప్రోరోగ్ అంటే ఏమిటీ?
   1) Opening the meeting
   2) The meeting is not dissolved
   3) The session of the House is adjourned
   4) Both of the above
4. దేశంలో తొలిసారిగా హెలికాప్టర్ అత్యవసర వైద్య సేవలు ఏ రాష్ట్రంలో ప్రారంభం కానున్నాయి?
   1) తమిళనాడు 2) ఉత్తరాఖండ్
   3) కేరళ 4) జార్ఖండ్
5. 19వ 1BA వార్షిక బ్యాంకింగ్ టెక్నాలజీ సదస్సులో ఏ బ్యాంకు బెస్ట్ టెక్నాలజీ బ్యాంకు ఆఫ్ ది ఇయర్ అవార్డును అందుకుంది?
   1) ఐసీఐసీఐ బ్యాంకు
   2) కెనరా బ్యాంకు
   3) సౌత్ ఇండియన్ బ్యాంకు
   4) ఎస్బీఐ
6. ఏ రాష్ట్రంలో కొత్తగా నిర్మించిన కాలుఘాట్ ఇన్‌ల్యాండ్ వాటర్ వేస్ ట్రాన్స్‌పోర్ట్ టెర్మినల్‌కు కేంద్రమంత్రి సర్బానంద ప్రారంభించారు?
   1) మధ్యప్రదేశ్ 2) తమిళనాడు
   3) బిహార్ 4) అసోం
7. సౌండ్ టెక్నాలజీ ఆధారిత యాంటీ డ్రోన్ సిస్టమ్‌ను ఏ ఐఐటీ అభివృద్ధి చేసింది?
   1) ఐఐటీ ఢిల్లీ
   2) ఐఐటీ ముంబయి
   3) ఐఐటీ జమ్మూ
   4) ఐఐటీ హైదరాబాద్
8. అతుకులు లేని క్రాస్ బోర్డర్ చెల్లింపుల బదిలీ కోసం ఏ దేశానికి చెందిన నేషనల్ పేమెంట్స్ ఇంటర్ ఫేస్‌ను ఏకీకృతం చేయడానికి భారతదేశం ఒప్పందం కుదుర్చుకుంది?
   1) సింగపూర్ 2) ఇండోనేషియా
   3) థాయ్‌లాండ్ 4) నేపాల్
9. 16వ ప్రపంచ సామాజిక వేదిక 2024 సమావేశం ఎక్కడ నిర్వహించారు?
   1) న్యూఢిల్లీ 2) కాఠ్మాండు
   3) ఢాకా 4) కొలంబియా
10. సిక్కిం ప్రభుత్వం ఎవరి సహకారంతో సిక్కిం ఇన్‌స్పైర్ కార్యక్రమాన్ని ప్రారంభించింది?
   1) నీతి ఆయోగ్
   2) వరల్డ్ బ్యాంకు
   3) ఏషియన్ డెవలప్‌మెంట్ బ్యాంకు
   4) వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్
11. మల్టీపర్పస్ ఆక్టోకాప్టర్ డ్రోన్ రూపొందించిన ఎవరిని ప్రతిష్ఠాత్మక విశిష్ట సేవా పతకంతో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సత్కరించారు?
   1) హర్ష ప్రతాప్
   2) హవల్దార్ వరిందర్ సింగ్
   3) వినయ్ కుమార్
   4) వినోద్ నందన్
12. ప్రపంచంలోనే అతిపెద్ద ఒకేరోజు ఎన్నికల పోలింగ్ ఏ దేశంలో నిర్వహించారు?
   1) సింగపూర్ 2) ఇండోనేషియా
   3) థాయ్‌లాండ్ 4) పాకిస్థాన్
13. ఇటీవల ఏ రాష్ట్రంలో కొమురవెల్లి రైల్వే స్టేషన్ శంకుస్థాపన జరిగింది?
   1) తెలంగాణ 2) మధ్యప్రదేశ్
   3) అసోం 4) రాజస్థాన్
14. అంతర్జాతీయ క్రికెట్‌లో అత్యధిక సిక్సర్లు బాదిన భారత కెప్టెన్ ఎవరు?
   1) ఎంఎస్ ధోని 2) రోహిత్ శర్మ
   3) విరాట్ కోహ్లి 4) సౌరవ్ గంగూలీ
15. ప్రపంచ మానవ శాస్త్ర దినోత్సవం ఎప్పుడు జరుపుకొంటారు?
   1) మూడో శుక్రవారం (ఫిబ్రవరిలో)
   2) మూడో గురువారం (ఫిబ్రవరిలో)
   3) మూడో శనివారం (ఫిబ్రవరిలో)
   4) మూడో ఆదివారం (ఫిబ్రవరిలో)

**సమాధానాలు**

| | | | |
|---|---|---|---|
| 1. 3 | 2. 3 | 3. 3 | 4. 2 |
| 5. 3 | 6. 3 | 7. 3 | 8. 4 |
| 9. 2 | 10. 2 | 11. 2 | 12. 2 |
| 13. 1 | 14. 2 | 15. 2 | |

**సత్యనారాయణ**
టాపర్స్ ఇన్‌స్టిట్యూట్,
దిల్‌సుఖ్‌నగర్, హైదరాబాద్
9652578639

